శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ముఖ్యమంత్రిని కలిసిన కోవూరు ఎమ్మెల్యే

కోవూరు అభివృద్ధికి సహకరించాలి



కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాల కోసం కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టాలని ముదివర్తి నుంచి ముదివర్తిపాలెం వరకు కాజ్‌వే నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా గంగపట్నం, పల్లిపాడు గ్రామాల్లో ఉప్పటేరు వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో విన్నవించారు. వీటితో పాటు బుచ్చిరెడ్డిపాలెం ఫైర్ స్టేషన్‌కు అదనపు సిబ్బంది నియామకం, పెండింగ్‌లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను పున: పరిశీలించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఎమ్మెల్యే ఇచ్చిన అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- రెవెన్యూ అధికారులందరూ రెవెన్యూ చట్టాలపై అవగాహన తప్పనసరి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 6, ప్రభాతవార్త ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌ను కలెక్టర్ నిర్వహించారు. ఈ సదస్సులో పిజిఆరఎస్ గ్రీవెన్స్, మ్యూటేషన్లు, చుక్కల భూములు, 22ఎ కేసులు, జీరో ఖాతాలు, రీ సర్వే మొదలైన రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సుదీర్ఘంగా చర్చించారు. ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో వున్నాయి, ఎంత సమయంలో పరిష్కరించారు. ఎందుకు పరిష్కరించలేదు, ఎందార్సు మెంటు ఎలా ఇచ్చారు మొదలైన అంశాలను పవర్ పాయింట్ ప్రజేంటషన్ ద్వారా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మండలాల వారీగా తహశీల్దార్లతో పెండింగ్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దారు కార్యాలయాల్లో ఒక ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించుకుని పనిచేస్తే పెండింగ్ సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన అమెండ్‌మెంట్ సర్క్యులర్స్‌ను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. త్వరలోనే పివోటి, ఆర్‌వోఆర్, ఇనాం, స్టేట్ యాక్టులు, 22ఎ, రీ సర్వే మొదలైన రెవెన్యూ అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక నుంచి ప్రతినెలా రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. తహశీల్దార్లు తమ కార్యాలయంలో అధికారులు వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. డిటీలు, విఆర్‌వోలు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయ్‌కుమార్, ఆర్డీవోలు అనూష, పావని, రాజశేఖర్, సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగశేఖర్, తహశీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ విభాగాలు తనిఖీ చేసిన మేయర్

నెల్లూరు కార్పొరేషన్, మార్చి 6 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలకసంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్ కార్యాలయంలోని నాలుగు అంతస్థులలోని అన్ని విభాగాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఇంజనీరింగ్,పబ్లిక్‌హెల్త్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, హెచ్‌సెక్షన్, లీగల్‌సెల్, అకౌంట్స్, పిజిఆర్ఎస్, పురసేవ నక్షత్రాజెక్టు, కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితర విభాగాల్లో జరుగుతున్న విధులను అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. విభాగాల వారీగా పలు సేవలను సమయంలోపు పూర్తి చేయాలని కార్యాలయానికి విచ్చేసే ప్రజలకు పనివేళల్లో అందుబాటులో ఉండాలని సిబ్బందికి మేయర్ సూచించారు. ప్రజల నుంచి అందుకొన్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారించి నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించేందుకు కృషి చేయాలని మేయర్ సూచించారు.

అక్రమంగా తరలిస్తున్నరేషన్ బియ్యం పట్టివేత

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గూడూరు లోని మధురెడ్డి కాలనీలో నిల్వ వుంచారనే దాడులు నిర్వహించినట్లు లక్ష్మినారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల సమాచారం మేరకు మధురెడ్డికాలనీలో ఓ ఇంట్లో అక్రమంగా 100 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వవుంచారన్నారు. కలువాయి మండలం నాగవెల్లటూరు గ్రామం నుంచి ఈ ప్రాంతానికి అక్రమంగా రేషన్ బియ్యాన్ని తీసుకువచ్చి స్టాక్ చేసి ఇక్కడ నుంచి వాహనాల్లో చెన్నైకు తరలిస్తున్నారని విచారణలో తేలిందన్నారు. తాము దాడులు నిర్వహించే సమయంలో ఆటోలో 32 బస్తాలను తరలిస్తుండగా వాటిని పట్టుకోవడంతో పాటు ఓ ఇంట్లో 68 బస్తాలు ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. బియ్యాన్ని సివిల్ సప్లయ్ గోదాముకి అందజేసి ఆటోను రూరల్ పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. బాధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడులో డీటీ చైతన్య, వీఆర్వోలు రవిచంద్ర, విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు.

కొండ బిట్రగుంటలో...
కల్పవృక్ష వాహన సేవ

బిట్రగుంట మార్చి 6 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి నిర్వహించారు. అశేష జన వాహని మధ్య ఈ ఉత్సవం నిర్వహించారు.శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి గురువారం రాత్రి చంద్రప్రభ వాహన సేవను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్మాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ పాల్గొన్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

11, 12 తేదీలలో కలెక్టర్ల కాన్ఫరెన్స్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 6, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 11వ తేదీ నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల కాన్ఫరెన్సు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అందరు జిల్లా కలెక్టర్లకు మెమోను గురువారం జారీ చేశారు. అమరావతిలోని సచివాలయంలో నిర్వహించనున్న ఈ కాన్ఫరెన్సు అవసరమైన సమాచారంతో జిల్లా కలెక్టర్లు హాజరు కావాలని కోరారు. ఈ రెండు రోజులు కలెక్టర్ల స్థానంలో జాయింట్ కలెక్టర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఎజెండా అంశాలను ప్రత్యేకంగా తెలియజేస్తామని పేర్కొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలను బ్యాంకర్లు ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 6, ప్రభాతవార్త వ్యవసాయ అనుబంధ రంగాలను బ్యాంకర్లు ప్రోత్సహించేలా రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బ్యాంకర్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన కార్యాచరణ వివరాలను లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంకు మేనేజర్ మణిశేఖర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని, ఖర్చులు తగ్గి వ్యవసాయం మరింత సులభతరం అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, డ్రోన్‌లు వంటి పరికరాల కొనుగోలుకు అన్ని బ్యాంకులు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. పశు, మత్స్య, కోళ్ల పరిశ్రమలను ప్రోత్సహించేలా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉన్న రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దరఖాస్తులను తిరస్కరించకుండా ఎక్కువ మందికి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. మన జిల్లాలో డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి మొదలగు ఉద్యాన పంటలకు రుణాలను మంజూరు చేసి తోడ్పాటు అందించాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజలు సద్వినియోగం చేసుకునేలా బ్యాంకర్లు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు. చిన్న వ్యాపారాలను ప్రోత్సహించేలా ముద్ర రుణాలు, పీఎంఈజీపి రుణాలను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన యాక్టివ్‌గా లేని అకౌంట్లను వెంటనే యాక్టివ్ చేయించాలని సంబంధిత శాఖల హెచ్‌వోడీలకు సూచించారు. ఈ విషయమై బ్యాంకులతో సమన్వయం చేసుకుని వెంటనే తగిన పత్రాలతో ఈకేవైసి పూర్తి చేయించి బ్యాంకు ఖాతా లను పునరుద్ధరించాలని సూచించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ మణిశేఖర్, డిఆర్వో విజయ్ కుమార్, నాబార్డ్ డిడిఎం బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవేణి, డీఆర్‌డీఏ, డ్వామా, మెప్మా పీడీలు నాగరాజకుమారి, గంగా భవాని, లీలారాణి, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రమేష్‌నాయక్, చాన్‌బాషా, సుబ్బారెడ్డి తదితరులు,వివిధ శాఖలబ్యాంకర్లు పాల్గొన్నారు.

భగత్ సింగ్ కాలనీ తరహాలోనే మరో విజయం

400 కుటుంబాల సొంత ఇంటి కలను నిజం చేసిన మంత్రి నారాయణ
సత్యనారాయణపురంలో రిజిస్ట్రేషన్ల పండుగ..
22-A భూముల చిక్కుముడి విప్పిన మంత్రి నారాయణ
మాట ఇస్తే వెనక్కి తగ్గని మంత్రి.. 9.76 ఎకరాల భూమి నిషేధిత జాబితా నుండి విముక్తి
సబ్ డివిజన్ సమస్యకు శాశ్వత చెక్..
ఆన్‌లైన్ వెబ్‌ల్యాండ్‌లోకి సత్య నారాయణపురం నివాస భూములు

నెల్లూరు, మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం : నెల్లూరు సిటీ నియోజకవర్గం 5వ డివిజన్ సత్యనారాయణ పురంలోని 308 సర్వే నంబర్‌లో ఉన్న సుమారు 10 ఎకరాల భూమి, గతంలో భరద్వాజ ఆశ్రమం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లడం మరియు సబ్ డివిజన్ కాకపోవడంతో 22ఏ నిషేధిత జాబితాలో చేరి, ఇక్కడ నివసిస్తున్న 400 కుటుంబాలకు రిజిస్ట్రేషన్లు కాక ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. అయితే రెండు నెలల క్రితం స్థానికుల కష్టాలను స్వయంగా తెలుసుకున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఇచ్చిన మాట ప్రకారం యుద్ధ ప్రాతిపదికన స్పందించి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, వివాదాస్పద ఆశ్రమ భూమిని మినహాయించి మిగిలిన 9.76 ఎకరాల నివాస భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి, ఆన్‌లైన్ వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయించడంతో పాటు రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులన్నీ తొలగించి 400 కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారు..గతంలో భగత్ సింగ్ కాలనీ సమస్యను పరిష్కరించిన తరహాలోనే ఇప్పుడు సత్యనారాయణపురం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన మంత్రి నారాయణకు స్థానిక ప్రజలు మరియు టీడీపీ నేతలు చేతులెత్తి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

9న జాతీయ మహిళా కమిషన్ నెల్లూరు పర్యటన

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 6, ప్రభాతవార్త జిల్లాలోని మహిళల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో ఈ నెల 9న మహిళా జన సున్వాయి పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు మహిళా జన సున్వాయి (మహిళా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని జడ్పి మీటింగ్ హాల్‌లో సోమవారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, లీగల్ సెల్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొని మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. గృహ హింస, వేధింపులు లేదా ఇతర అన్యాయాలకు గురైన మహిళలు ఈ ప్రత్యేక డ్రైవ్ ను సద్వినియోగం చేసుకుని తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఆరోజున అందిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని తెలిపారు. కావున జిల్లాలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేకపాటిని విమర్శించే స్థాయి మీది కాదు

- ఎలాంటి సవాలుకైనా మేము సిద్ధం

మర్రిపాడు,మార్చి6,ప్రభాతవార్త: నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డిని , వారి కుటుంబాన్ని విమర్శించే స్థాయి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఏ నాయకుడికి లేదని వైఎస్ఆర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మర్రిపాడులోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట నియోజకవర్గాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలకఉ మేకపాటి కుటుంబం ఎతో మేలు చేకూర్చిందో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. అలాంటి కుటుంబంపైటిడిపి నాయకులకు ఎలాంటి అర్హత లేదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మూడు దశాబ్దాల క్రితం టిడిపి గెలిచిందని, మళ్ళీ ఇప్పుడు ఏదో గాలివాటం మీద మళ్ళీ అతితక్కువ మెజార్టీతో గెలిచారని అయితే ఇప్పుడు తమ పక్కనున్న,మీడియా సమావేశంలో మాట్లాడిన ఏ ఒక్కరు కూడా నిజమైన టిడిపి వారు కాదన్న విషయం అందరికీ తెలుసన్నారు. మర్రిపాడు మండలం మొత్తం మీద ఉండేది వైఎస్ఆర్‌సిపి , కాంగ్రెస్ నేతలేనని, మేకపాటి గురించి మాట్లాడిన వారందరూ ఆ కుటుంబం పెట్టిన రాజకీయ బిక్షతోనే పైకొచ్చిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఒక మాజీ పార్లమెంట్ సభ్యునిగా మెట్ట నియోజకవర్గాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో విద్యాభివృద్ధికి ఎంతోకృషి చేశారు. ఉదయగిరిలో కళాశాల , మర్రిపాడులో కెజిబివి ఇలా వారి సొంత నిధేఉలతో ఇక్కడి వారందరూ బాగా చదవాలని ఆశయంతో కష్టపడ్డారని అలాంటి కుటుంబంపై డాక్యుమెంటరీ తీసి విడుదల చేస్తామన్న టిడిపి నాయకులు 10-15రోజుల్లో విడుదల చేయాలని, లేకుంటే మేమువెబొసిరీస్ లు విడుదల చేస్తామని, తమ విక్రమ్‌రెడ్డి ఇలాంటి వాటిని ప్రోత్సహించారని వారికి కావాల్సింది నియోజకవర్గ అభివృద్ధి, మెట్టప్రాంత ప్రజల సంక్షేమమేనన్నారు.

అభివృదికథ పనుల మీదప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం ఏమిటని వ్యక్తిగతంగా మేకపాటి వారు పెట్టిన రాజకీయ బిక్షతో ఎగిన వారందరూ మంత్రి ఆనం వద్ద లబ్ధి పొందాలనేఉద్దేశంతోనే ఇలాంటి విమర్శలకు పాల్పడుతున్నారన్నారు. సంగం, మర్రిపాడు ఇసుక కొండల మాయం విషయమై వైఎస్ఆర్‌సిపి వాళ్ళదేనన్నారని , అయితే దీనిపై ఎక్కడికొచ్చి ప్రమాణం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. శ్రీకాళహస్తి గుడిలో అయినా ప్రమాణం చేసేందుకు సిద్ధమని, మీరు సిద్ధంగా ఉన్నారా అని వారు సవాల్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు సాధారణమని అయితే స్థాయికి తగ్గట్టుగానే విమర్శలు చేయాలని , స్థాయికి మించి విమర్శలు చేయవద్దన్నారు. మర్రిపాడు వైసిపి కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, బొర్రా సుబ్బిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు నాయుడు హజరత్‌రెడ్డి, చంద్రా నారాయణస్వామి, చల్లా వెంకటేశ్వర్లు, ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు వసూళ్లు మరింత వేగవంతం కావాలి

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని పంచాయతీలు మార్చి 15వ తేది లోగా నూరుశాతం పన్నులు వసూలు చేసేలా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్‌రెడ్డి అన్నారు. కోవూరు మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు, పడుగుపాడు రెండు పంచాయతీల్లో బకాయిలు ఎక్కువగా ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ రెండు పంచాయతీలకు పక్క మండలాల నుంచి ప్రత్యేకంగా పన్నుల వసూళ్ల కోసం సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించి పంచాయతీల అభివృద్ధికి పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ సర్వే మండలంలో తక్కువగా ఉందని, ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా దృష్టి పెట్టి సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆయన స్వచ్ఛ రథాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను స్వచ్ఛ రథంకు ఇచ్చి దానికి సంబంధించి డబ్బులు గానీ, వస్తువులు గానీ తిరిగి పొందాలన్నారు. తద్వారా గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవోలు శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో సురేష్, కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆడపడుచుల పాలిట పెద్దన్న మా చంద్రన్న

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే మహిళలపైనే ఆధారపడి ఉంటుందని ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శాసనసభ సమావేశాలు సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ కేవలం 20 నెలల స్వల్ప కాలంలోనే మహిళా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబడడం మహిళల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమ, గౌరవమే అన్నారు. మహిళలకు అండగా నిలిచే పెద్దన్నలా ముఖ్యమంత్రి నిలబడ్డారన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన ఇప్పటివరకు 43 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. మహిళల సొంత ఇంటి కల నెరవేరుస్తూ ఇప్పటికే 3 లక్షల ఇళ్లు అందించారని, రానున్న ఉగాది లోగా 3 లక్షల గృహాలు గృహ ప్రవేశాలు జరగబోతున్నాయన్నారు. చంద్రన్న పాలనలో మహిళల కుటుంబానికి, సమాజానికి కేంద్ర బిందువుగా మారారన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రతి మహిళ మాకు పెద్దన్నగా చంద్రన్న ఉన్నాడని, గర్వంగా చెప్పుకుంటున్నారన్నారు.

నేత్ర పర్వంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి పుష్పయాగం

నెల్లూరు, మార్చి 6, ప్రభాతవార్త-విద్య : నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ప్రతిష్ట వార్షికోత్సవం, 52వ వసంతాన్ని పురస్కరించుకుని అమ్మవారికి విశిష్టంగా వివిధరకాలైన పుష్పాలతో నిర్వహించిన పుష్పయాగం నేత్రపర్వంగా సాగింది. అత్యంత వైభవంగా జరిగిన ఈ పుష్పయాగానికి ఉభయ కర్తలుగా సన్నపురెడ్డిపెంచలరెడ్డి,పద్మావతి, వల్లూరు నిషాంత్‌రెడ్డి,స్వాతి, చెన్నూరు శశిభరత్‌రెడ్డి,స్వప్నలు వ్యవహరించారు. ఈ యాగంలో పుర ప్రముఖులు, అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ,సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి మాట్లాడుతు ప్రతి శుక్రవారం ఆలయంలో రాహుకాల దీపాలు పెట్టినభక్తులకు విశేష సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అలాగే శుక్రవారం మధ్యాహ్నం ఆలయానికి వచ్చేవందల మంది భక్తులకు విరాళాల ద్వారా స్వీకరించిన నగదుతో భారీఅన్నదానకార్యక్రమాన్ని క్రమం తప్పకుండా క్యూఆర్ విధానంతో చేపడుతున్నామన్నారు. దాతలు ఈఅన్నదాన మహోత్సవానికి విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు. ఆలయ ధర్మకర్తలమండలి చైర్మన్ ఏలూరు శిరీష, పాలక మండలి సభ్యులు గజరా నరేష్, జమున, చిన్న పెంచలయ్య, దొరబాబు, రాధాకుమారి, వీరరాఘవేంద్ర, ప్రదాన అర్చకులు సురావర్జుల రఘురామమూర్తి, వేదపండితులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల సాంస్కృతిక కార్యక్రమంలో ఆకర్షణగా నిలిచిన ఎమ్మెల్యే పాశం

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త విజయవాడలోని ఆంధ్రా లూక్సె కన్వెన్షన్ హాల్‌లో జరుగుతున్న ప్రజాప్రతినిధులు సాంస్కృతిక కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే డా. పాశం సునీల్ కుమార్ ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ వేషధారణలో కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా, చూపరులను అబ్బురపరిచారు.

నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో పని చేయాలి

ఇందుకూరుపేట, మార్చి 6 ప్రభాతవార్త : ఇందుకూరుపేట మండలం కొత్తూరులోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వేదికగా శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు, జిల్లా సెక్రటరీ ఆలూరు నాగవేణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట మండలం ఎస్సీ మోర్చా నూతన కమిటీని కైలాసం శ్రీనివాసులురెడ్డి అధికారికంగా ప్రకటించారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల సంక్షేమం కోసం నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మార్చి 17, 2026న జరగబోయే పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు సూచించారు. క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.

రోడ్డు విషయంపై తెల్లపాడులో ఘర్షణ

అనుమసముద్రంపేట, మార్చి6, ప్రభాతవార్త : ఏఎస్‌పేట మండలం తెల్లపాడు గ్రామంలో సిసిరోడ్డు నర్మాణ విషయంపై ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. వివరాల్లోకి వెళితే తెల్లపాడు గ్రామంలో ఓ వీధిలో రోడ్డు వేస్తుండగా తమ పట్టా స్థలంలో రోడ్డు ఎలా వేస్తారని వెంగమ్మ, పోతులూరయ్య కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. రోడ్డు వెయ్యవద్దని అక్కడే అడ్డంగా బైఠాయించారు. ఆసమయంలో పోతులూరయ్య, వెంగమ్మ కుటుంబ సభ్యులకు లెక్కల శ్రీనివాసులురెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు మధ్య ఘర్షణ చెలరేగింది. రోడ్డు వేయడం ఎలా అడ్డుకుంటారని విజయభాస్కర్‌రెడ్డి ప్రశ్నించాడు. తమకు 16సెట్లు స్థలం ఉందని, స్థలం విషయం కోర్టులో ఉండడంతో రోడ్డు వేయవద్దని కోరామని అయినా అడగకఉండా వేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. బయట ప్రాంతం నుంచి గుర్తు తెలియని వ్యక్తులను తీసుకువచ్చి తమపై దౌర్జన్యం చేశారని తమ కుమార్తె, కుమారుడిపై దాడికి దిగారన్నారు. ఆసమయంలో సెల్‌ఫోన్ పగలగొట్టారని మెడలోని గొలుసు తీసుకెళ్ళారని చెప్పారు. 2025 నుంచి తమ పట్టా స్థలాన్ని కొలిచి చూపాలని కోరినా అధికారులు పట్టించుకోలేదన్నారు. దీంతో కోర్టుకు వెళ్ళామని బాధితుడు తెలిపారు. రోడ్డు వేస్తుంటే తమపై 15మంది మూకుమ్మడిగా వెంగమ్మ, పోతులూరయ్య కుటుంబ సభ్యులు దాడికి దిగారని విజయ భాస్కర్‌రెడ్డి ,శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఘర్షణ సమాచారం అందుకున్న ఏఎస్‌పేట ఎస్ఐ ఎ.సైదులు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టి భూసమస్య పరిష్కారమైన తర్వాత రోడ్డు వేసేట్లు మాట్లాడి పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఇరువరానగలు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రాష్ట్రంలో రెండు విడతల్లో పొగాకు కొనుగోళ్ళు

మర్రిపాడు, మార్చి 6, ప్రభాతవార్త : రాష్ట్రంలో రెండు విడతల్లో పొగాకు వేలం ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని భారత పొగాకుబోర్డు ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈమేరకు గుంటూరులోని రైతు భవన్‌లో శుక్రవారం వ్యాపార వర్గాలు, రైతు అసోసియేషన్ నాయకులతో ఒక ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో రాష్ట్రంలో 16 వేలంకేంద్రాలుండగా మొదటి విడత మార్చి 25న రాజమండ్రి రీజియన్ పరిధిలో 5వేలంకేంద్రాలు, ఒంగోలు రీజియన్ పరిధిలోని పొదిలి, కందుకూరు–1 వేలం కేంద్రాల్లో మొదటి విడత వేలం ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. రెండవ విడతలో ఏప్రిల్ 9న వేలం ప్రక్రియను నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు బోర్డు అధికారుల ద్వారా సమాచారం అందింది . భారతపొగాకుబోర్డు చైర్మెన్ జి.హెచ్.యశ్వంత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ ఆధ్వర్యంలో ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.నెల్లూరుజిల్లా పొగాకు రైతాంగాన్ని ఆదుకోవాలి నెల్లూరు జిల్లా పొగాకు రైతాంగాన్ని ఆదుకోవాలనిడిసిపల్లి రైతు అసోసియేషన్ అధ్యక్షుడు గాలి నరసపనాయుడు పొగాకుబోర్డు ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో బోర్డు అధికారుల దృష్టికి తెచ్చారు. గత సంవత్సరం భారత పొగాకుబోర్డు రాష్ట్రంలో 172మిలియన్ల పొగాకు కొనుగోలుకు అనుమతించగా రైతులు 226 మిలియన్ కిలోలను పండించారన్నారు. దీంతో ఈ ఏడాది 142మిలియన్ కిలోలను కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించగా 240మిలియన్ కిలోలు దిగుబడయ్యే అవకాశం ఉందన్నారు. గత ఏడాది క్వింటా ఒక్కింటికి 28వేలతో కొనుగోలు ప్రారంభమయ్యాయని, ఈ సంవత్సరం పంట ఉత్పాదక వ్యయానికి సంబంధించిన ఖర్చులు అధికమైనందున 28వేలకు అదనంగా 20శాతం పెంచి జిల్లా పొగాకు రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన బోర్డు అధికారులను కోరారు. కర్ణాటక రాష్ట్రంలో ఏప్రిల్ చివరిలో పొగాకు కొనుగోళ్ళు ముగియనున్న నేపథ్యంలో 2వ విడతలో జిల్లాలో డిసిపల్లి , కలిగిరి వేలం కేంద్రాలను ఏప్రిల్ 9న ప్రారంభించేందుకు బోర్డు అధికారులు నిర్ణయించారన్నారు. అంతర్జాతీయ పొగాకు మార్కెట్‌లో అమెరికా, ఇజ్రాయిల్, ఈరాన్ యుద్ధ ప్రభావం ఎక్కువగా ఉన్నందున విదేశీ ఎగుమతులు తగ్గే అవకాశం ఉన్నందున దీని ప్రభావం భారతదేశ పొగాకు పరిశ్రమపై ఎక్కువ ప్రభావం ఉంటుందని పొగాకుబోర్డు ఉన్నతాధికారులు తమ అభిప్రాయాలను వెల్లిబుచ్చారన్నారు. రైతులు లక్షలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పొగాకుకు భారత పొగాకుబోర్డు అండగా నిలిచి పొగాకు కొనుగోలు దారులపై ఒత్తిడి పెంచి పొగాకు రైతులను ఆదుకోవాలని తాము లిఖితపూర్వకంగా బోర్డు అధికారులకు విన్నవించామని డిసిపల్లి రైతుఅ సోసియేషన్ అధ్యక్షుడు గాలి నరసపనాయుడు ఫోన్‌లో 'ప్రభాతవార్త' కు తెలిపారు.

మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కరించాలని కోరుతూ కార్పోరేషన్ ఎదుట రిలేదీక్షలు

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 6 ప్రభాతవార్త :12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయాలని 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని 14రోజుల సమ్మె కలం జీతాలు చెల్లించాలని మహిళా కార్మికులకు మాస్టర్ కేంద్రాలలో రెస్ట్‌రూమ్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నగర పాలక సంస్థ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రిలే దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రెండు ఏళ్ళుగా కూటమి ప్రభుత్వంకు మొరపెట్టుకుంటున్న ఏ సమస్య పరిష్కరించలేదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న మున్సిపల్ కార్మికుల జీతాలు మాత్రం పెంచడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులు ఏళ్ళ తరబడి పనిచేస్తున్నా ఎటువంటి బెనిపిట్స్‌లు లేకుండా అర్థాంతరంగా ఇళ్ళకు పంపడం దుర్మార్గం అన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మెకాలం 14రోజుల జీతాలు ఇవ్వాలని నెలరోజులు అవుతున్నా ఇంతవరకు జీతాలు కార్మికుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. మహిళా కార్మికులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.పెంచల నరసయ్య, సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మనోజ్ వజ్రమ్మ, కామాక్షమ్మ, సుజాతమ్మ, భాగ్యమ్మ, నాగేశ్వర్‌రావు, రమాదేవి, రాఘవయ్య, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 8న శివాలయంలో సామూహిక పూజలు

కలువాయి మార్చి 6 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కలువాయిలో వెలిసియున్న శ్రీరాజరాజేశ్వరీ సమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం నందు ఈనెల 8న సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలువాయి శివభక్త మండలి సభ్యులు తెలిపారు. మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవం అనంతరం నిర్వహించే 16 రోజులు పండుగ కార్యక్రమంలో భాగంగా ఈకార్యక్రమాలు నిర్వహించినున్నట్లు వారు తెలిపారు. ఉదయంపంచామృతాభిషేకం,రుద్రాభిషేకం,నదిజలాలతోఅభిషేకాలుదక్షణామూర్తికి అన్నపూర్ణాదేవికి అష్టోత్తర సహస్రనామ పూజలు అభయ ఆందజేయస్వామికి సిందూరు అర్చనలు సామూహికంగా జరగనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా అన్న ప్రసాద వితరణ సాయింత్రం ఉంజలసేవ ఏకాంతసేవ కార్యక్రమాలు నిర్వహించగా ఉదయం నిర్వహించే సామూహిక పూజలలోపాల్గొనే భక్తులకు సకల పూజ ద్రవ్యాలు శివభక్త మండలి సభ్యులు ఉచితంగా అందించనున్నట్లు వారు.ఈ కార్యక్రమంలో భక్తులందరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రలు కాగలరని వారు కోరారు.

జిల్లాలో టీబీముక్త్ పంచాయతీలుగా 62 గ్రామాలు



నెల్లూరు, మార్చి 6, ప్రభాతవార్త – వైద్యం : నెల్లూరు జిల్లాలోని 62 గ్రామ పంచాయతీలకు టీబీ ముక్త్ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేయడం జరిగిందని డీఎం అండ్‌హెచ్‌ఓ వి.సుజాత తెలిపారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వి.సుజాత టీబీ ముక్త్ పంచాయతీ కార్యక్రమంపై కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి 1000 మంది జనాభాకి 30 క్షయ నిర్ధారణ పరీక్షలు చేసి క్షయ నిర్మూలనకు కృషి చేయాలని వైద్యులకు సూచించారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్స్ అందించి వారి ఆరోగ్య రక్షణకు భరోసా కల్పించాలన్నారు. వారి ఆరోగ్య రక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి ఎస్‌కే ఖాదర్ వలీ, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ రమేష్, జిల్లా క్షయ నివారణ సూపర్‌వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యం- ఆగ్రామానికి శాపం

రెండు నెలలుగా సమస్యలను పరిష్కరించలేదని ఎర్రబల్లి గ్రామస్తుల ఆవేదన

చేజర్ల మార్చి 6 ప్రభాతవార్త : అధికారులు తమ తీరు మార్చుకొనిన ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించినా.గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినా.అధికారులలో ఎలాంటి మార్పు రావడం లేదు. ఇందుకు తాజా ఉదహరణ ఇది. చేజర్ల మండలం యనమదల పంచాయితీ మజరా ఎర్రబల్లి గ్రామంలో పంచాయితీ కార్యదర్శి ప్రవర్తనపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరిన గ్రామస్తుడికి పంచాయితీ కార్యదర్శి దురుసుగా సమాధానం ఇచ్చిన ఘటన స్దానికంగా చర్జన్యాంశం అయింది. గ్రామానికి చెందిన టంగుటూరు రవికుమార్ రెండు నెలల క్రితం తమ గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతు యనమదల పంచాయితీ కార్యదర్శి సుప్రజకు విన్నపం చేశాడు.గ్రామంలో వాటర్ ప్లాంట్ నుండి వచ్చే వేస్టు వాటర్ వీధుల్లోకి ప్రవహిస్తుందని దీని వల్ల దుర్వాశనతోపాటు దోమలు పెరిగి అంటువ్యాధులు ప్రభులుతున్నాయని పేర్కున్నారు. అలాగే గ్రామంలో పారిశుద్య లోపం అధికంగా ఉందని చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు కలిస్తున్నదని దీని వల్ల దుర్వాసనతోపాటు దోమలు పెరిగి అంటు వ్యాదులు ప్రబలుతున్నాయని పేర్కున్నారు. అలాగే గ్రామంలో పారిశుద్య లోపం అధికంగా ఉందని చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కూడా వివరించారు. గ్రామంలోని వాటర్ ప్లాంట్‌కు వేళ్ళే విద్యుత్ వైర్ నీళ్ళలో ఉండడం వల్ల ప్రమాదకర పరిస్థితి నెలకొందని ఎప్పుడైనా విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలుమార్లు కోరినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెండు నెలలు గడిచినా సమస్యలు అలాగే ఉండడంతో గత రెండు రోజులు క్రితం టంగుటూరు రవికుమార్ కు పంచాయితీ కార్యదర్శి సుప్రజా పోన్ చేసి సమస్యల పరిష్కారం గురించి అడిగినందుకు దీనికి ఆమె నిర్లక్ష్యంగా హేళనగా స్పందించినట్లు తెలుసొంది. పై అధికారులకు ఎవరికి చెప్పినా ఎంపిడివోకు చెప్పినా చేయాల్సింది నేనే కదా అంటు దురుసుగా మాట్లాడినట్లు గ్రామస్తుడు పేర్కున్నారు. పంచాయితీ కార్యదర్శి ఈవిధంగా నిర్లక్ష్యంగా స్పందించడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఇలా మాట్లాడడం సరైనది కాదని వారు అంటున్నారు.గ్రామంలో నెలకొన్న పారిశుద్య సమస్యలు,నీటి పారుదల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.కాగా ఆ గ్రామంలో సుమారు 50 కుటుంబాలు,ఎస్‌సిలు,గిరిజనులు పేదవారు నివాసం ఉంటున్నారు.ఈ గ్రామాన్ని అధికారులు తక్కువగ చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన కాలనీలో కనీసం వీధి దీపాలు కూడా లేవని చెబుతున్నారు. అలాగే ఎస్‌సి కాలనీలో డ్రైనేజి ఉన్నా సక్రమంగా క్లీన్ చేయకపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది జబ్బున బారిన పడుతున్నారు.వీధిదీపాలు అరకొరగా వెలిగినా 24 గంటల వెలుగుతానే ఉంటాయి.... ఆర్‌ఆఫ్ లేకపోవడంతో విద్యుత్ వృదా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతిపంపులు ఉన్నవి అన్ని మరమ్మత్తులకు గురి కావడంతో వేసవి కాలం ప్రారంభం కావడంతో త్రాగునీటి ఎద్దడి నెలకొంటుందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఈఏదాదికి ఒక్కసారి మాత్రమే పాగింగ్ చేశారని తెలిపారు. వీదులలో చెత్తా చెదారం పేరుకుపోతుందని ,కనీసం నెలకు ఒక్కసారి అయినా వీధులు శుభ్రం చేయడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీలో సమస్యలపై దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.కాగా ఈవిషయం పై ఎంపిడిఒ అమర్‌ను ప్రభాతవార్త రిపోర్టర్ వివరణ కోరగా ఆగ్రామంలో ఉన్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని అన్నారు. వాటిని పరిష్కరించేదేకు కృషి చేస్తామని తెలిపారు.

ఆర్యవైశ్య నేత తిరువీది ప్రసాద్ బారీ అన్నదాన కార్యక్రమం

కావలి, మార్చి 6 ప్రభాతవార్త : కావలి కచేరి మిట్ట, బాలాజీ గుడివీధిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో ఆలయం వద్ద శుక్రవారం ఆర్యవైశ్య నేత తిరివీది ప్రసాద్ బారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూలతో అలంకరించి ఏకాంత సేవను చేపట్టడం జరిగింది. భక్తులు, ప్రజలు పాల్గొని స్వామివారి కృపకుపాత్రులయ్యారు. ఈ అన్నదాన కార్యక్రంలో ఆలయ అధ్యక్షులు అన్నవరం వెంకటసత్యనారాయణ, ప్రధాన అర్చకులు బుర్రశేషాచార్యులు, పాలకమండలి సభ్యులు నరహరి హరిబాబు, తిరువీది బ్రహ్మయ్య, మారుతిరావు, హనుమకుమార్, కరుణాకర్, మధు, నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రిలో తల్లిదండ్రులకు పాదపూజ మహోత్సవం

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త : గూడూరులోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాంప్రదాయ పద్ధతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రాముఖ్యత తెలియజేయడం, తల్లిదండ్రుల పట్ల వినయం, విధేయత, ప్రేమ వ్యక్తపరచడం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత భావం పెంపొందించాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మన పురాణాల ప్రకారం విద్యార్థులకి తల్లిదండ్రుల దీవెనలు విశేష ఫలితాన్ని ఇస్తాయి. శ్రీ గాయత్రి స్కూల్ ముందు నుంచే నాలెడ్జ్ వాల్యూస్ లీడర్షిప్ అనే కాన్సెప్ట్‌తో ముందుకు వెళుతూ ఉంది. వాల్యూస్ కాన్సెప్ట్‌లో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేసినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిమ్స్ పరీక్షల్లో మాతినివారిపాలెం విద్యార్థులు విజయకేతనం

కావలి, మార్చి 6 ప్రభాతవార్త : జాతీయ స్తాయిలో నిర్వహించిన నిమ్స్ పరీక్షల్లో కావలి రూరల్ మండలం, సర్వాయపాలెం పంచాయితీ మాతినవారిపాలెం పాఠశాలోని ఆరుగురు విద్యార్థులు మన్నె హశ్వంత్ విజయకుమార్, సందు సాయి యస్మిత ఉత్తీర్ణ సాధించారు. నిమ్స్ జాతీయ ఉపకార వేతనాలు సాదజంచిన సందర్భంగా శుక్రవారం విద్యార్థులను హెచ్‌ఎం అన్నవరం హనుమకుమార్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు బీవి.క్రిష్ణారెడ్డి, సుచరితలను అభినందించారు.

పంటపాలెంకు రేషన్ డీలర్‌ను నియమించండి - సర్పంచ్ ఆలపాక సీనయ్య



ముత్తుకూరు, మార్చి 6, ప్రభాతవార్త : ముత్తుకూరు మండలంలోని పంటపాలెం పంచాయతీలోని 35 నెంబర్ రేషన్ షాపు ఏర్పాటు చేయాలని శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్ రాజేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 950 రేషన్ కార్డులు ఉన్నాయి. డీలర్ లేక పోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెంటనే ఏర్పాటు చేయాలని డిప్యూటీ తహశీల్దార్ రాజేష్‌ను కోరారు. ఆయన వెంట జడ్పిటిసి విజయ్ కుమార్ రెడ్డి చంగరెడ్డి దిలీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనకు దారి

తోటపల్లి గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త: రాష్ట్రంలోని గ్రామపంచాయతీల పాలనలో కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం వచ్చే నెల ఏప్రిల్ 2తో ముగియనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్నికలు వెంటనే నిర్వహించే పరిస్థితులు లేకపోవడంతో మధ్యంతరంగా ప్రత్యేక అధికారుల పాలన అమలు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలోని వేలాది గ్రామపంచాయతీలలో 2021లో ఎన్నికైన సర్పంచులు తమ ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేయబోతున్నారు. అయితే కొత్త పంచాయతీ ఎన్నికలకు ముందుగా రిజర్వేషన్ల ఖరారు. వార్డుల పునర్విభజన, ఓటర్ల జాబితాల నవీకరణ వంటి కీలక ప్రక్రియలు పూర్తి కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను వెంటనే ప్రారంభించడం సాధ్యం కాదని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పదవీకాలం కూడా ఈ నెలాఖరుతో ముగియనుంది. కొత్త ఎన్నికల కమిషనర్ నియామకం జరిగిన తర్వాతే పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు ప్రక్రియలు పూర్తయ్యే వరకు గ్రామపంచాయతీల నిర్వహణ బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ ప్రత్యేక అధికారులుగా సాధారణంగా పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు లేదా ఇతర ప్రభుత్వ అధికారులు నియమితులయ్యే అవకాశం ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనా నిర్ణయాలు ఈ అధికారుల ఆధ్వర్యంలో కొనసాగనున్నాయి. ఇక రాజకీయంగా కూడా పంచాయతీ ఎన్నికలు రాష్ట్రంలో కీలకంగా మారనున్నాయి. గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధుల ఎన్నికలు అధికార పార్టీకి, ప్రతిపక్షాలకు శక్తి పరీక్షగా మారే అవకాశం ఉంది. అందుకే రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలను పూర్తిగా పరిశీలించి ఆ తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి, ఏప్రిల్ 2తో సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలం గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుందని స్పష్టమవుతోంది. కొత్త ఎన్నికల కమిషనర్ నియామకం, రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయ్యాకే గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామస్థాయిలో ఈ మార్పులు ఎలాంటి ప్రభావం చూపిస్తాయో వేచి చూడాల్సి ఉంది.

పరిక్షలు పటిష్టంగా నిర్వహించాలి -డిఇఒ

ఆత్మకూరు, మార్చి6, ప్రభాతవార్త: ఈనెల 16వ తేదీ నుండి జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరిక్షల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరిం చాలని, పరిక్షలు పకడ్బందీగా జరపాలని నెల్లూర ఎజిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు పేర్కొ న్నారు. శుక్రవారం ఆత్మకూరు డివిజన్ స్థాయిలో చీఫ్ సూపర్నెంట్‌లు, డిపార్ట్‌మెంటర్ ఆఫీసర్స్, అడిషనల్ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, మండల విద్యాశాఖాధికారుల శిక్షణా కార్యక్రమాన్ని ఆత్మ కూరు మున్సిపాల్టీ కార్యాలయంలో జరిగిన నేపథ్యంలో డిఇఒ హాజరై పలు సూచనలు చేశారు. డిసెంబరు 6నుండి ఈ విద్యాసంవత్సరంలో వినూత్నంగా చేపట్టిన 100రోజుల కార్యాచరణ ప్రణాళిక , నిర్వహించిన రోజువారీ పరిక్షల అనంతరం ఈ విద్యాసంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించేద ఇశగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో మెరుగైన సామర్థ్యాలను వెలికితీసే లక్ష్యంతో పనిచేస్తున్నా మన్నారు. 10వ తరగతి పరిక్షల నిర్వహణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పరిక్షల సంచాలకుల ద్వారా ముద్రింపబడిన కరదీపికలను అందరికీ అందజేసి నియమానుసారంగా నడుచుకోవాలని, విద్యార్థులకు ఎక్కడా అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులపై ఎలాంటి వత్తిడి లేకుండా పరిక్షల సమయంలో ఎలాంటి అనారోగ్యాలు కలుగకఉండా విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పరిక్షలకు సిద్ధం చేయాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఉప విద్యాశాఖాధికారి ఎం.వి.జానకిరాం, జిల్లా ఉమ్మడి పరిక్షల బోర్డు కార్యదర్శులు పి.ఫణీష్, టి.వి.రామ్‌కుమార్, ఆత్మకూరు డివిజన్‌లోని అందరు మండల విద్యాశాఖాధికారులు, చీఫ్ సూపర్నెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల రిలే నిరాహారదీక్షలు

కావలి, మార్చి 6 ప్రభాతవార్త : సిఐటియు రాష్ట్ర పిలుపుమేరకు మున్సిపల్ కార్మికులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలేనిరాహారదీక్షలు చేయడం జరిగింది. ఈ దీక్షలకు సిఐటియు సంఘ గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దీక్షలు రెండు రోజులు జరుగుతాయని కార్మికులు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తొందని తెలిపారు. కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పతకాలు అమలు చేయాలని విశ్రాంత కార్మికుల సాథనంలో వారి కుటుబంలోని ఒకరికి ఆప్కాస్‌లో నియమించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే దశల వారీగా ఆందోళనలు చేపడుతాని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.మదుసూదన్‌రావు, బాబు, రమేష్, మహిళా కార్మికులు ఎల్.రాజ్యలక్ష్మి, శైలమ్మ, జ్యోతి, గుంజి నారాయణమ్మ, గుంజి దొరసానమ్మ, పి.అనిత మహిళా కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆద్వర్యంలో మసీదులకు ఇఫ్తార్ బోజనం పంపిణీ

బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ముస్లీం సోదరుల పట్ల తన అభిమానాన్ని చాటుకుంటు ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లీం సోదరుల కోసం ఇస్తార్ (ఉపవాస విరమణ) సమయంలో బోజనం ఏర్పాట్లు చేశారు. ఖాజానగర్. కాశీపాళెంలోని ప్రాంతాల్లోని ముస్లీంలు యువకులు,పెద్దలు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా, మైనార్టీ నాయ కురాలు షేక్.ఫర్వీనా, షేక్ షబ్బీర్, కౌన్సిలర్ రహమత్, సుభానీ, పలువురు ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా రంగనాధుని తెప్పోత్సవం

నెల్లూరు,మార్చి6 ప్రభాతవార్తవిద్య : నగరంలోని స్థానిక రంగనాయకుల పేటలో వెలసియన్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి భ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పవిత్ర పినాకినినదిలో విశేష అలంకారాలతో అలంకరించిన తెప్ప వాహనంపై స్వామి వారు అమ్మవార్లతో విహరించారు. వివిధ రకాల పుష్పాలతో, స్వామి వారిని ,అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు గావించారు. తెప్పోత్సవం ఉభయకర్తలుగా శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారిభక్త బృందం వ్యవహరించారు. ఈ వేడకల్లో ముఖ్యఅతిధిగా నారాయణ విద్యాసంస్థలజిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని స్వామి వారికిప్రత్యేక పూజలు గావించారు.ఆయనకు అర్చక స్వాములుస్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నేత పర్వంగా సాగిన ఈ తెపోత్సవాన్ని తిలకిం చేందుకు నగరంతోపాటూ జిల్లాలోని అనేక ప్రాం తాల నుండి ప్రజలు,స్వామి వారి భక్తులు , పురప్రముఖులు వచ్చేసి తిలకించి తీర్థ ప్రసా దాలు స్వీకరించి తరించారు. ఈ కార్య క్రమంలో ఈఓ ఆళ్ల శ్రీనివాసు లురెడ్డి, కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

సంగం మార్చి 6 ప్రభాతవార్త : సంగం మండలం మర్రిపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చల్లా రవిచంద్ర ఆధ్వర్యంలో పదోవతరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పరీక్ష సామాగ్రిని వీఆర్ స్టార్స్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్లా రవిచంద్ర మాట్లాడుతు పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్‌దిబెస్టు తెలిపారు. విద్యార్థులకు పరీక్షా సమయంలో ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,టీచర్స్, వీఆర్ స్టార్స్ యూత్ పాల్గొన్నారు.

చట్టబద్ద బీసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్ళాలి

కావలి, మార్చి 6 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానమైన బీసిల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు చట్టబద్దంగా అమలు జరిపే ముందే సమగ్రంగా కులగణన చేసి, విద్య, ఉద్యోగాలలో మాదిరిగా ఏబిసిడిఈ వర్గీకఅన చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని, ఏపి బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జర్నలిస్టు క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన 33శాతం చట్టసభలల గాని, 34శాతం స్థానిక సంస్థల నామినేటెడ్ పోస్టులు, నామినేషన్ వర్క్స్‌ల్లో రిజర్వేషన్లు అమలు జరపాలన్నా ముందుగా కులగణన జరపాల్సి ఉందదన్నారు. ఏఏ సామాజిక వర్గాలు ఎవరెంత మంది ఉన్నారో తెలియకుండా ఎవరికని ఎంతెంతని రిజర్వేషన్లు అమలు చేస్తారని వారు ప్రశ్నించారు. అందుకే ముందుగా కులగణనను సమగ్రంగా నిర్వహించాలన్నారు. ఆపై బీసీలకు కేటాయించే చట్టబద్ద రిజర్వేషన్లను వర్గీకరించి అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా స్థానిక ఎన్నికలను నిర్వహించాలన్నారు. అనేక దశాబ్దాల పోరాట ఫలితమే జాతీయ స్థాయిలో జనగణతో పాటే సమగ్ర కులగణనకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి విజయం సాధించామన్నారు. రాజ్యాంగం షెడ్యూల్ 9లో బిసి రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి, సంపూర్ణ చట్టబద్దత కల్పించి సిఎం చంద్రబాబునాయుడు చరితార్థులు ఆకవాలని శంకరరావు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు బీసి నాయకులు పాల్గొన్నారు.

పిల్లలందరూ బడిలో చేరేందుకు ముందుగా సన్నాహం అవ్వాలి

కావలి, మార్చి 6 ప్రభాతవార్త : బడి-ఈడు పిల్లలందరూ బడిలో చేరేందుకు ఉపాధ్యాయులందరూ ముందస్తుగా సన్నాహం అవ్వాలని కావలి మండలం విద్యా శాఖ అధికారి బండి గోవిందయ్య కోరారు. పట్టణంలోని పెంకుల ప్యాక్టరీ గిరిజన కాలనీలోని పురపాలక ఆదర్శ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈఓ తనిఖీ నిర్వహించారు. పాఠశాలకు సబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. జిఎఫ్‌ఎల్‌ఎన్ జాదుయి పిఠారా కిట్స్ వినియోగాలను గురించి ఆరా తీశారు బాల బాలికల సామర్థ్యాలను, మధ్యాహ్న బోజనంను పరీక్షించారు. అనంతరం హెచ్‌ఎం పి.మురాజ్ అధ్యక్షతన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జిఎఫ్‌ఎల్‌ఎన్ సామర్థ్యాల లక్ష్యాలను ఉపాధ్యాయులు అందరూ సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిఆర్‌ఎంటిలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలువురు ప్రముఖులను కలిసిన మొగిలి కల్లయ్య

కావలి, మార్చి 6 ప్రభాతవార్త : నెల్లూరు నగర మేయర్‌గా గిరిజన మహిళ దేవరకొండ సుజాత నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఐటిడిఏ పిఓగా నూతన బాధ్యతలు తీసుకొన్న శ్రీనివాసులను నెల్లూరులోని వారి కార్యాలయాలల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య,మాజీఎస్‌సి,ఎస్‌టివిజిలెన్స్ సభ్యులు ఎం. మాలకొండరెడ్డిలు శుక్రవారం మర్యా దపూర్వకంగా కలిసి వారికి స్వీట్లు తినిపించి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వరరావును ఆయన కార్యాలయంలో కలసి గిరిజనుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. సమస్యలపై జాయింట్ కలెక్టర్ స్పందించి తక్షణమే పరిష్కరిస్తామని తెలిపినట్లు మొగిలి కల్లయ్య తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వింజమూరు, మార్చి 6, ప్రభాతవార్త : రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. శుక్రవారం సొసైటీ కార్యాలయంలో శన గలు, ధాన్యం కొనుగోలు ఏపీ మార్క్ ఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనే జర్ పవన్ కుమార్, మార్క్‌ఫెడ్ ప్రతినిధి వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ధరలు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రైతులు పండించిన పంటకు నష్టం కలగకుండా గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేయడమే ఈ కొనుగోలు కేంద్రాల లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటను నిబంధన మేరకు ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. తేమ శాతాన్ని పరిశీలించి నాణ్యమైన పంటకు నాణ్యమైన ధర వచ్చే విధంగా చేస్తారాన్నరు. సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ రైతు పండించిన పంటకు దళారీ బెడద లేకుండా చేసేందుకు ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా ఈ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం శనగ పంట వచ్చిందని,శనగసాగు రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రం ద్వారా అమ్ముకం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయాధికారి వాసు, సొసైటీ సీఈఓ మేకల రమణయ్య, సొసైటీ డైరెక్టర్ కోదూరు నాగిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, పీసీసీ సభ్యులు మద్దూరి రాజగోపాల్‌రెడ్డి,మారెళ్ల వెంకటేశ్వర్లు, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి,ఎరుకుల నాయుడు,చల్లా శ్రీనివాసులు యాదవ్,డబ్బుగొట్టు మణి, గుండెబోయినమాధవ్,సొసైటీ సిబ్బందిగని రాధిక,ముక్కమల్ల శ్రీని వాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

కోట, మార్చి 6 ప్రభాతవార్త : వాకాడు నుంచి కోట వైపు వస్తున్న ఓ కారు గురువారం రాత్రి కోట మండలం రంగన్నగుంట సమీపంలో రోడ్డు దిగి కాలువలోకి దూసుకెళ్లింది. అయితే కాలువలో పడినప్పటికీ ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ కారు తిన్నెలపూడికి చెందిన వారిదిగా గుర్తించినట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయండి

కోట, మార్చి 6 ప్రభాతవార్త : కోట మండలంలోని స్వర్ణ పంచాయతీల్లో కార్యదర్శులు ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని ఎంపిడిఓ దిలీప్‌కుమార్ కోరారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూకోట పంచాయతీ ఇంటి పన్నుల వసూళ్లలో వెనుకబడి ఉందన్నారు. ఇంకా రూ.20 లక్షలు మేరకు వసూళ్లు చేయాల్సి ఉందన్నారు. మండలంలో 75 శాతం మేరకు ఇంటి పన్నులు వసూళ్లు పూర్తయినట్లు తెలిపారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఏపీఎం సుబ్బరాజు ఆధ్వర్యంలో వీవోఏలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మహిళలకు వివిధ ఆటల్లో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. గెలుపొందిన విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీసీలు రాజశేఖర్, మురళి, రాము, శోభ, తదితరులు ఉన్నారు.

పదిలో నూరుశాతం ఫలితాలు రావాలి

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : రానున్న పదవ తరగతి పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నూరుశాతం ఫలితాలు సాధించేలా సంక్షేమాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో శుక్రవారం కావలి, కోవూరు ఏఎస్డబ్ల్యూ పరిధిలో ఉన్న సంక్షేమాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు కేవలం పది రోజులు మాత్రమే వ్యవధి ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని పదవ తరగతి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి వసతి గృహంలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి ఐవీఆర్‌ఎస్ సర్వేపై వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో కావలి, కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పరిధిలో ఉన్న సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

దినేష్‌రెడ్డి పరామర్శలు

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు సీహెచ్ చిన్నయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అనంతరం పోతిరెడ్డిపాలెం ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు కుమారుడు ఇటీవల మృతిచెందాడు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను కూడా దినేష్‌రెడ్డి పరామర్శించి ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సీహెచ్ పెంచలయ్య, కృష్ణచైతన్య, బాలరవి, వెంకట్, సుధాకర్, రవిచంద్ర, అనిల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

గీతాంజలిలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్క రించు కుని ఇంజనీరింగ్ విద్యార్థినులకు మహిళా సాధికారత అనే అంశంపై వ్యాసరచన పోటీలు, వీటితో పాటు కుకింగ్ విత్ అవుట్ ఫైర్ తదితర అంశాలపై పోటీలు నిర్వమించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్నారన్నారు. సామాజిక అభివృద్ధికి పురుషులతో సమానంగా కృషి చేస్తున్నారన్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌లుగా కూడా తమ శక్తి సామర్థ్యాలను చాటుకుంటున్నారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి మహిళలు వృత్తి పరంగా వ్యక్తిగతంగా అనేక బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ విజయ, మహిళా అధ్యాపకులు ఉన్నారు.

ధైర్యంగా ఉండండి.. న్యాయం వైపు అడుగులు వేయండి

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : విద్యార్థినులు ప్రాథమిక దశ నుంచి ధైర్యంగా ఉండడమే కాకుండా న్యాయం వైపు అడుగులు వేయాలని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు పీఆర్‌ఎన్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు పోలీస్‌స్టేషన్‌లో లభించే సేవలు, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ఆపద సమయంలో ఏయే నెంబర్లకు కాల్ చేసి సహాయం పొందాలో అనే విషయాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు వారికి ఏ విధంగా తీసుకుంటారు అనే విషయాలపై కూడా వారిలో అవగాహన పెంచారు. కంప్యూటర్ రూమ్‌లో మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణపై కూడా వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు ముత్యాలరావు, ఏఎస్ఐ సత్యం, హెడ్‌కానిస్టేబుల్ సతీష్, రషీద్, సిబ్బంది ఉన్నారు.

జాతీయ స్థాయి ఇంధన శాఖ అవార్డుకు లైన్‌మెన్ ఎంపిక

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు సబ్‌స్టేషన్ పరిధిలో లేగుంటపాడు లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ. మల్లికార్జున్‌రావు ఈ నెల 7వ తేది జాతీయ లైన్‌మెన్ దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో జరిగే అవార్డుల వేడుకకు లైన్‌మెన్ మల్లికార్జున్‌రావు హాజరు కావాలని ఎస్‌పీడీసీఎల్ తిరుపతి శాఖ నుంచి సంబంధిత సర్కిల్ కార్యాలయానికి ఆదేశాలు కూడా వచ్చాయి. మల్లికార్జున్‌రావు గత 17 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పనిచేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తూ తన విధులు నిర్వమిస్తున్నారు. తన పరిధిలో బిల్లుల వసూళ్లు, వ్యవసాయ శాఖ కనెక్షన్లు తదితర అంశాల్లో కూడా మల్లికార్జున్‌రావు మంచి పేరు సంపాదించుకున్నారు. ఆపద సమయాల్లో కూడా ఫోన్ చేస్తే స్పందించి అంకితభావం చూపుతూ ముందుకు సాగడం వలనే జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారని ట్రాన్స్‌కో ఈఈ రమేష్ చౌదరి తెలిపారు. మల్లికార్జున్‌రావుకు అవార్డు రావడం పట్ల ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి, ఏఈలు అభినందనలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్థీ వేడుకలు

కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త : కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామికి శుక్రవారం సంకటహర చతుర్థీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

రాపూరు 108లో మహిళకు సుఖప్రసవం

రాపూరు, మార్చి 6, ప్రభాతవార్త : రాపూరు మండలంలో 108లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది శుక్రవారం తెల్లవారుజామున ఒక మహిళకు సుఖ ప్రసవం 108లో చేశారు. రామకూరు కాలనీకి చెందిన ఒకరు కాన్పు నొప్పులు అని 108కి ఫోన్ చేయడంతో సంఘటనా స్థలానకి 108లో ఈఎంటీ మురళీకృష్ణ, ఫైలెట్ రమణ ప్రసాద్‌లు వారిని తీసుకోని రాపూరుకు వస్తుండగా నిండి గర్భిణి అయిన పంతగిరి అంకమ్మ మార్గమద్యంలో తెల్లవారు జామున 3.16కి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. కాన్పు అనంతరం ఆమెకు అధిక రక్త స్రావం జరుగుతుండగా ఈఎంటీ విధి నిర్వహణలో బాగంగా ఇఆర్‌సిపి వైద్యుని సలహా తీసుకోని ఆమెకు ప్రధమ చికిత్స అందిస్తూ రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేర్చారు. అంబులెన్స్‌లో తన బార్యకు సుఖ ప్రసవం చేసిన 108 సిబ్బందికి బాలింతరాలి భర్త అంకయ్య వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్ ఫామ్ సాగుపై శిక్షణ

బహిరంగ వేలం ప్రకటన

శ్రీ లక్ష్మి పాన్ బ్రోకర్స్, P.B.L.No:5/97-98, 2-4-16, విశ్వాలయం వీధి, కావలి వారి తాలూకు కాల పరిమితి గడిచినప్పటికీ తే 17-04-2021 ది నుండి తే 31-12-2021 ది వరకు గల విడిపించని వస్తువులు తే 07-03-2026 ది ఉదయం 10 గం॥ ల నుండి 2-4-16 విశ్వాలయం వీధి, కావలిలో బహిరంగముగా వేలము జరుపబడును.

పువ్వాడ కోటేశ్వర రావు

ప్రభుత్వం నియమించిన వేలందారు,
3-13-22 బి, గుర్రం వారి వీధి, కావలి.

దగదర్తి, మార్చి 6, ప్రభాతవార్త : దగదర్తి మండలంలోని మనుబోలుపాడు, దుండిగం గ్రామాలలో ఉద్యాన అధికారి సుధ్మయి, కేవీకే కందుకూరు శాస్త్రవేత్త ఐ.వెంకటేష్ ఆయిల్ ఫామ్ సాగుపైన శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయిల్ ఫామ్ సాగు విధానం ఆవశ్యకత, నీటి వినియోగం, ఎరువుల యాజమాన్యం ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి వివరించారు. ఆయిల్ ఫామ్‌ను ఎకరానికి 50

మొక్కలు చొప్పున ట్రైయాంగిల్ పద్దతిలో 50 మొక్కలను నాటవచ్చని చెప్పారు. భూసారం, యాజమాన్య పద్దతులు, మొక్క ఎదుగుదల ఆధారంగా, నాల్గువ సంవత్సరంలో దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు. మొదటి కాపులో ఎకరాకు 3 నుంచి 4 టన్నులు, ఏడేళ్ళ వయసున్న తోటలకు 8 నుంచి 10 టన్నుల దిగుబడి వచ్చే అవకాశముందన్నారు. ప్రారంభ మూడు సంవత్సరాల్లో పత్తి, వేరుశనగ, కూరగాయలు, పూల మొక్కలు, అపరాలు వంటి అంతర పంటలను వేసుకొని రైతులు అధిక ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల అనంతరం ట్రైయాంగిల్ పద్దతిలో పోల్చితే, చతుస్రాకార పద్దతిలో కోకో అంతర పంటగా సాగు చేస్తే, రెండు పంటల నుండి మంచి ఆదాయం పొందవచ్చునని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50 శాతం రాయితీతో ఇండిజినస్ ఆయిల్ ఫామ్ సాగుకు నాలుగు సంవత్సరాల పాటు రూ.62వేలు, ఇంపోర్టెడ్ ఆయిల్ ఫామ్ సాగుకు రూ.71వేలు, ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే యాంత్రీకరణ, నీటి వసతి పరికరాలకు రూ.20వేలు నుండి రూ.1,50,000 వరకు రాయితీ అందించబడుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50 శాతం రాయితీతో ఇండిజినస్ ఆయిల్ ఫామ్ సాగుకు నాలుగు సంవత్సరాల పాటు రూ.62వేలు, ఇంపోర్టెట్ యిల్ ఫామ్ సాగుకు రూ.71వేలు, ఉద్యాన సాగు ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే యాంత్రీకరణ, నీటి వసతి పరికరాలకు రూ.20వేలు నుండి రూ.1,50,000 వరకు రాయితీ అందించబడుతుందని పేర్కొన్నారు. ఇంకా ఆసక్తి గల రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాజ్యసభ సీటు మాదిగలకు కేటాయించాలి

రాపూరు, మార్చి 6, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఏర్పడ్డ నాలుగు రాజ్యసభ స్థానాలలో ఒక స్థానం మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎపిలో ప్రస్తుతం నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళి అవుతున్నాయని అందులో ఒక సీటు తప్పని సరిగా మాదిగలకు కేటాయించాలని ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడైన వర్ల రామయ్య గారికి ఈ రాజ్యసభ సీటు కేటాయించాలని ఆయన కోరారు.

కూటమి ప్రభుత్వంలో మహిళల రక్షణ గాలికి వదిలేశారు

- వరిగొండ దొంగతనం కేసులో గాయపడ్డ బాలికకు మెరుగైన వైద్య చికిత్స అందించాలి

- కాకాణి పూజిత

నెల్లూరు, మార్చి 6, ప్రభాతవార్త -వైద్యం ; కూటమి ప్రభుత్వం మహిళల రక్షణను గాలికొదిలేసిందని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ధ్వజమెత్తారు. శుక్రవారం ఆమె పార్టీ మహిళా నేతలతో కలిసి జీజీహెచ్ ప్రసూతి విభాగంలో చికిత్స పొందుతున్న వరిగొండ మండలం తట్టుగొల్లపాలెం మైనర్ బాలికను పరామర్శించేందుకు విచ్చేశారు. దాదాపు ఒక గంట పాటు మైనర్ బాలిక చికిత్స పొందుతున్న చిన్న పిల్లల వార్డులో పర్యటించారు. ఆ వార్డులో డ్యూటీలో ఉన్న హెచ్ఓడీ తో బాలిక ఆచూకీ ఎక్కడ అంటూ వాగ్వాదానికి దిగారు. ఎంతకీ బాలిక కనిపించకపోవడంతో ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ విచ్చలవిడి గంజాయి సరఫరాతో మహిళలకు రక్షణ కరువైందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌ని చేస్తానని హామీ ఇచ్చారని, నేడు పట్టపగలు గంజాయి దొరుకుతుందని ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. వరిగొండ మండలం తట్టుగొల్లపాలెం మైనర్ బాలికకు మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. బాలికను పరామర్శించేందుకు వస్తే చికిత్స అందించకుండా తల్లిదండ్రులు తీసుకురమ్మన్నారని కానిస్టేబుల్ వెంట పంపడం ఏంటని ప్రశ్నించారు. మైనర్ బాలికపై అత్యాచార ఘటన జరగకపోతే ఆసుపత్రిలో చికిత్స ఎందుకు అందిస్తున్నారో ప్రజలకు తెలియజేయాలన్నారు. తాను ఇక్కడికి రాజకీయాలు చేసే దానికి రాలేదని, ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైన నేపధ్యంలో బాలికను పరామర్శించేందుకు వచ్చామన్నారు. బాలిక ఆచూకీ తెలపకుండా నిజాలను కప్పిపుచ్చే ప్రయత్నం పోలీసు యంత్రాంగం చేస్తుందని ఆరోపించారు. తన తండ్రిపై అనేక అక్రమ కేసులు బనాయించారని, తాను ప్రస్తుతం ఎలాంటి ఆరోపణలు చేయకున్నా పోలీసులు నోటీసులు పంపుతున్నారని, వారు ఎన్ని కుట్రలు పన్నిన భయపడే సమస్యే లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆసుపత్రి కోఆర్డినేటర్ లక్ష్మీ సునంద, ఎంపీపీ సుగుణ, మహిళా నేతలు శారద, బషీర, రమా తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన బిల్లుపాడు పాఠశాల విద్యార్థిని

చేజర్ల మార్చి 6 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్షలలో చేజర్ల మండలం బిల్లుపాడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన 8 వ తరగతి విద్యార్థిని కేత ప్రసన్న ఎంపిక కావడం ఆ పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ స్కాలర్ షిప్ కింద విద్యార్థినికి సంవత్సరానికి 12000 చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు మొత్తం 48 వేలు ఆర్థిక సహాయం అందనుందిజ ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.పి కొండారెడ్డి విద్యార్థిని ప్రసన్నను అభినందించారు.ఆమె కృషి పట్టుదలతో ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. అలాగే విద్యార్థినికి ప్రత్యేక శిక్షణ అందించిన బి వెంకటరమణమ్మ,సహకారం అందించిన ఇతర పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయులు అభినందించారు. విద్యార్థిని సాధించిన ఈ విజయంతో పాఠశాల కు మంచి గుర్తింపు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు మామూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి,నాగులు వేలటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి ఎంపికయ్యారు. ఏడుగురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేకపాటి వ్యాఖ్యలను ఖండించిన టిడిపి నేతలు

సంగం మార్చి 6 ప్రభాతవార్త : సంగం ఇరిగేషన్ గెస్టు హౌస్‌లో టిడిపినాయకులు సమావేశం నిర్వహించారు. మంత్రి ఆనంపై మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వ్యాఖ్య లను టిడిపి నాయకులు మండల పార్టీ అధ్య క్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, కర్నాటి రవీం ద్రరెడ్డి, సొసైటీ అధ్యక్షులు గుండ్ల పల్లి శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. చేపల గుంతలలో చికెన్ వ్యర్థాలు వేయడం వైసిపి కాలంలోనే ప్రారంభం అయిందని టిడిపి నాయకులు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చికెన్ వ్యర్థాలను నియంత్రించేందుకు కృషి చేస్తుందని టిడిపి నాయకులు పేర్కున్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని చెప్పారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వంలో అభివృద్ధి వేగ వంతం జరుగుతుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి చేస్తున్న అభివృద్ధి చూడలేక కావాలని బురల జల్లుతున్నారని విమర్శించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భేషరత్తుగా క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి వారు హితవు చెప్పారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు పగడాల రఘురామయ్య, కోటు రమణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ జనార్ద న్‌రెడ్డి,కాకు మధసూదన్‌యాదవ్, సొసైటీ డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డిమానికల కృష్ణమూర్తి, జెండాదిబ్బ నాయకులు జబ్బార్,నెల్లూరు పెంచలయ్య,ఈశ్వరయ్య,గునుపూడిగిరి పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

బిజెపి నేత గంజం పెంచలప్రసాద్‌కి ఘన సన్మానం

బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త బిజెపినేత, ఓబిసి మోర్చ తిరుపతి జిల్లా ఇన్‌చార్జి గంజం పెంచల ప్రసాద్‌ను నాయకులు ఘనంగా సన్మానించా రు. ప్రసాత్ తిరుపతి జిల్లా ఇంచార్జిగా కావడం,దానికి తోడు ఆయన జన్మదినం కూడా కావడంతో పలు వురు నాయకులు ఆయనను ఘనంగా సన్మానిం చారు. నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతు పెం చల ప్రసాద్ చిన్నతనం నుండి పార్టీలో ఎం తో చురుకుగా పనిచేసేవాడని వారు ప్రశంసించారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ జివి కృ ష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గండి రఘురామయ్య, చోళం వెంకయ్య, మాటేటి రత్నం ప్రసాద్, సందల నాగేశ్వరరావు బిట్రగుంట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కెజిబివీని తనిఖీ చేసిన డిఇఓ బాలాజీరావు

అనుమసముద్రంపేట, మార్చి 6, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరిక్షల గురించి మెళుకువలు తదితర వాటిని వివ రించారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ, వంటదినుసులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి , కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా దినోత్సవానికి యాడ్ అప్లికేషన్ ఫైల్ గమనించగలరు

సిలికా దోపిడిలో సిఎం బంధువులు

- కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ ఆరోపణ

కోట, మార్చి 6 ప్రభాతవార్త నెల్లూరు జిల్లా సిలికా దోపిడిలో సీఎం చంద్రబాబునాయుడు బంధుప్రీతి ప్రదర్శిస్తున్నారని కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ ఆరోపించారు. శుక్రవారం కోట తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. మాట్లాడుతూ ఎన్టీ రామారావు మనవడు సిలికా దోపిడి చేస్తున్నారని విమర్శించారు. మండలంలో నిరుద్యోగులైన ఎస్సీ, బీసీలు ఉన్నారని వారికి కూడా సిలికా గనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోట, వాకాడు ప్రాంతాల్లో రెండు సామాజిక వర్గాలు అధికంగా ఉన్నాయని చెప్పారు. ఒకటి రెడ్లు, రెండోది ఎస్సీలని తెలిపారు. రాబోవు డీలిమిటేషన్ ప్రక్రియలో గూడూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాన్ని జనరల్ చేసే ఉద్దేశంతో ఆ రెండు సామాజిక వర్గాల ప్రాబల్యాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన రాజకీయ చతురతను ప్రదర్శించారని చెప్పారు. కోట, వాకాడు మండలాలు రామలక్ష్మణులుగా ఉండేవని చెప్పారు. ఇటు నల్లపరెడ్లు, అటు నేదురుమల్లి వర్గాలు రాజకీయాలు చేసి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. వారి మధ్య రాజకీయ విభేదాలు ఉన్నా అభివృద్ధిలో పోటీపడేవారని తెలిపారు. దుగరాజపట్నం మేజర్ పోర్టు స్థానంలో నౌకాశ్రయం కట్టడం వలన ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు, రైతులకు ఎటువంటి ఉపయోగం ఉండదన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో దుగరాజపట్నం మేజర్ పోర్టు నిర్మాణం జరిగితే లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. రైతుల భూములకు విలువ పెరిగి కోటీశ్వరులవుతారని చెప్పారు. ఈ ప్రాంతంలో ఒక మహా నగరంగా మారుతుందన్నారు. ప్రతి ఇంట్లో ముగ్గురు బిడ్డలను కనాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ చంద్రబాబు కుటుంబంలో ముగ్గురు బిడ్డలను కని ఇలాంటి సందేశమివ్వాలని హితవు పలికారు. ఆయన కొడుకు లోకేష్‌కు కూడా ఒకే కుమారుడని, నీ ఇంట్లో ఒక్క బిడ్డ ఉండాలి, పేదల ఇళ్లలో ముగ్గురు బిడ్డలు ఉండాలనడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీజూరు మాధవ్, చందనముడి శివ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి లైవ్ టెలికాస్ట్ ను వీక్షిస్తున్న రైతులు

విడవలూరు,మార్చి6 ప్రభాతవార్త: మండలంలోని దంపూరు రైతు సేవ కేంద్రంలో పోస్ట్ బడ్జెట్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగం లైవ్ టెలికాస్ట్ ను రైతులు వీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి వ్యవసాయ అనుబంధ శాఖల యొక్క అభివృద్ధి, పురోగతిపై వివరించారు. పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా తప్పనిసరిగా ఫార్మర్ ఐడి రైతు విశిష్ట సంఖ్య పొందాలని సూచనలు. రైతు విశిష్ట సంఖ్య ఆధారంగా మాత్రమే భవిష్యత్తులో వ్యవసాయానికి సంబంధించిన పథకాలన్నీ అమలు అవుతాయని కావున రైతులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.రైతులందరూ కూడా వారి యొక్క మొబైల్ నందు ఏపీ ఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసిన ఎడల వ్యవసాయానికి సంబంధించినటువంటి అన్ని రకాల సాంకేతికత మరియు సూచనలు తెలుసుకోవడానికి వీలవుతుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి, ఏఈఓ అనూష, వి ఏ ఏ కవిత,పంచాయతీ సెక్రెటరీ మేరీ కిరణ్మయి, రైతులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : ఎస్పీ

నెల్లూరు క్రైం, మార్చి 6, ప్రభాతవార్త: జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం డయల్ యువర్ యస్. పి. (ఎస్పి సంపర్క్) పోలీస్ సిబ్బంది గ్రేవియన్స్ కార్యక్రమం జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల పర్యవేక్షణలో జరిగింది. జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశ్యంతో డయల్ యువర్ యస్.పి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి శుక్రవారం 3 నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు సిబ్బంది తమ విధుల మధ్యలో పోలీసు కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలియజేయడానికి సమయం వృధా కాకుండా, నేరుగా జిల్లా యస్.పితో ఓపెన్ ఫోన్ లైన్ ఫోన్ ద్వారా మాట్లాడే అవకాశాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఎస్పి సంపర్క్ కార్యక్రమంలో భాగంగా 11 మంది సిబ్బంది ఎస్పీకి ఫోన్ ద్వారా తమ సమస్యలను నేరుగా తెలిపారు. ఆమె పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, వారి వ్యక్తిగత బదిలీలు, సెలవుల మంజూరు, పెండింగ్ మెడికల్, ఇతర బిల్లులు, హౌసింగ్, ప్రమోషన్స్, అడ్మినిస్ట్రేషన్ సంబంధిత సమస్యలను కూలంకషంగా తెలుసుకొని, సాధ్యాసాధ్యాలు పరిశీలించి, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బంది తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన యస్.పి తక్షణమే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫీల్డ్‌లో పని చేసే ప్రతి పోలీసు వెనుక, తన శాఖ ఉందన్న నమ్మకంతో విధులు నిర్వహించాలన్నారు. డయల్ యువర్ యస్.పి. కార్యక్రమం ద్వారా పోలీసు సిబ్బంది సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతామని యస్.పి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాస రావు, ఏఓ చంద్రమౌళి, తిసూపరింటెండెంట్ సురేష్, సూపరింటెండెంట్ మస్తాన్ రావు, సూపరింటెండెంట్ శిరీష, ఎస్‌బి - 2 ఇన్స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం రూరల్ ఎస్సై

గూడూరు రూరల్, మార్చి 6, ప్రభా తవార్త విలువలతో కూడిన విద్య అవసరమని రూరల్ ఎస్ఐ తిరుప తయ్య తెలిపారు. శుక్రవారం గూ దూరు పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తిరుపతయ్య ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదిశంకర టెక్నో స్కూల్ విద్యార్థులకు రూరల్ పోలీస్ స్టేషన్లో చట్టాలపై అవగాహన కల్పించారు. ధైర్యంగా చెప్పండి, న్యాయం వైపు నడవండి అనే కార్యక్రమాన్ని నిర్వహించి, ఆదిశంకర టెక్నో స్కూల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య అవసరమని, విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు పటిష్టమైన రక్షణ అందించడంలో పోలీస్ వ్యవస్థ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సిద్ది విఘ్నేశ్వరస్వామి వారికి పంచామృతాభిషేకాలు

బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త చెన్నూరురోడ్డులో కొలువైవున్న శ్రీ సిద్ది విఘ్నేశ్వరస్వామి వారికి సంకట చతు ర్ధశి సందర్భంగా ప్రదోషకాల సమ యం లో పంచామృ తాభిషేకం, సుగంధ,దూపదీ ప పరిమళ పత్ర పుష్ప ముల తో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ గాదంశెట్టి చెంగలరా వు,కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

జిఓ. నెం.21ని రద్దు చేయాలి : సిఐటియు డిమాండ్

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త జివో నెంబర్ 21ని తీసుకువచ్చి ఆటో డ్రైవర్ల పై అధిక పెనాల్టీలు వేస్తున్నారని, వెంటనే రద్దు చేయాలని, ఓలా, ఉబర్, రాపిడో, యాప్‌లను వెంటనే రద్దు చేయాలని, సిఐటియు ఆటో కార్మిక సంఘం నాయకులు బి.వి. రమణయ్య డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రోజు నెల్లూరు జిల్లా గూడూరు సిఐటియు ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆటో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా తాము అధికారంలోకి వస్తే, ఆటో కార్మికుల కడుపు కొట్టే జీవో నెంబర్ 21న రద్దు చేస్తామని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని పలు హామీలు ఇవ్వడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావసు_న్నా నేటికీ కార్య రూపం దాల్చలేదని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో, రవాణా రంగ డ్రైవర్లు కు ఏదైనా ప్రమాదం జరిగితే సంక్షేమ బోర్డు వారి కుటుంబాన్ని, పిల్లల చదువులకు, ఆదు కోవడమే కాకుండా వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని, వెంటనే సంక్షేమ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతికి అడ్డాగా మారిన (ఏటిసి) సెంటర్‌ను రద్దు చేయాలని, (ఏటిసి) సెంటర్లను రవాణా రంగా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గూడూరు పట్టణ మార్కెట్ సెంటర్ స్టాండ్ అధ్యక్షులు బి.రమేష్, తిక్కవరం, చింతవరం స్టాండ్ల, కమిటీ సభ్యులు ఏ.శ్రీనాథ్,ఐ. పెంచలయ్య, సి.హెచ్.శ్రీకాంత్, విందూరు స్టాండ్ అధ్యక్షులు వి. భాస్కర రెడ్డి, పి.శివ, ఎస్.డి.మస్తాన్, ఎన్. కోటయ్య, ఓజలి స్టాండ్ అధ్యక్షులు ఎస్.కె.మహబూబ్ బాషా, కల్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారిని పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ పరిశుద్ధ కార్మికుల దీక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు రిలే దీక్షలు చేస్తున్నారు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ పాల్గొని మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోర్టు తెలిపిందని దీన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు సరైన పనిముట్లు లేక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ దీక్షలో పారిశుద్ధ్య కార్మికులు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికి మీ మేయర్ కార్యక్రమం

నెల్లూరు కార్పొరేషన్, మార్చి 6 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్ ఇంటింటికి మీ మేయర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 53వ డివిజన్ వెంకటేశ్వ రపురంలోని 18వ బూత్ విజయడైరీ, గణేస్‌వీధులు, డాన్ బాస్కో స్కూల్ వీధి తదితర ప్రాంతాల్లో అధికారులతో కలసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలతో మేయర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలు సుకొన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులను మేయర్ ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుగా చేపట్టి బహిరంగ ప్రదే శాల్లో వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉం చుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను మేయర్ కోరా రు. ఇళ్ళకు తాగునీటి కనెక్షన్‌ను మంజూచు చేయాలని, తాగునీటి పైపులైన్‌ల నుంచి లీకేజీలను గుర్తించి అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, నగ౦పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణచైతన్య ఎంసిఏ,ఎమ్మెస్సీ ఫలితాలను విడుదల చేసిన విఎస్‌యూ విసీ

నెల్లూరు,మార్చి6 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక కృష్ణచైతన్య స్వయం ప్రతిపత్తి కలిగిన కళాశాల ఎంసిఏ,ఎమ్మెస్సీ ప్రదమ సెమిష్టర్ ఫలితాలను శుక్రవారం విక్రమసింహపురి యూనివర్శిటీ ఉప కులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు యూనివర్శిటీలోని ఆయన చాంభర్‌లో విడుదల చేశారు. మాట్లాడుతు స్వయం ప్రతిపత్తి వచ్చిన అనతికాలంలోనే కృష్ణచైతన్య విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించటం గర్వకా రణమన్నారు.భవిష్యత్‌లో ఈ విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. యూనివర్శిటీ పరీక్షల డీన్ ఆచార్య వెంకటరావు, కృష్ణచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, డైరెక్టర్ పర్వతరెడ్డిరాణా ప్రమోద్‌రెడ్డి, పరీక్షల నిర్వహణ అధికారి టి.జ్యోతి, ప్రిన్సిపాల్ ఎం.ప్రసాద్, రామాంజనేయులు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు330మంది గైర్హాజరు

నెల్లూరు,మార్చి6 ప్రభాతవార్త-విద్య జిల్లాలో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జువాలజీ, ఎకనామిక్స్, పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో జనరల్ విభాగంలో 5899మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 5617 మంది హాజరైయ్యారు. 282మంది గైర్హాజరై య్యారు. వొకేషనల్ విభాగంలో 1116 మంది హాజరు కావాల్సి ఉండగా1070మంది హాజరైయ్యారు. 46 మంది గైర్హాజరైయ్యారు. మెత్తంగా 330మంది విద్యార్థులు 10వ రోజు పరీక్షకు గైర్హాజరైయ్యారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాదరావు తనిఖీచేశారు. రీక్షా పేరప్ల పంపిణీ, భద్రతా సిబ్బంది పనితీరు, కేంద్రాల్లో అందిస్తున్న సౌకర్యాలు తదిత రఅంశాలను క్షునంగా పరిశీలించారు.అలాగే పరీక్షా కేంద్రాలకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరిపే అధికారులు ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదని బోర్డునిభందనల మేరకు పరీక్షలు నిర్వహించాల న్నారు. కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తే అవస తవకలనుపాల్పడితే ఆయా కళాశాలల అనుమతులు రద్దుచేస్తామని హెచ్చరించారు. అలాగే పరీక్షల నిర్వహణలో ఎదైనా సమస్యలు ఉంటే తక్షణం తమ కంట్రోల్ రూం నెంబర్ 08612320312 నెంబర్‌కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు. ఆర్ఐఓ జిల్లా లోని కలిగిరి, సంగంలోని గురుకుల కళాశాలను పరిశీలించి, బుచ్చి పోలీసుస్టేషన్‌లోన పరిక్షా సిబ్బందికి తగు సూచనలు చేశారు. డివిఈఓ2, డిఈసి సభ్యులు 3,సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్‌బృందాలు 25కేంద్రా లను తనిఖీచేశారు.

రెడ్‌క్రాస్ తలసేమియా నందు మహిళా దినోత్సవ వేడుకలు

కావలి, మార్చి 6 ప్రభాతవార్త : గిఫ్టుగైన్ అనే ఈ సంవత్సరం మహిళా దినోత్సవం థీమ్‌లాగా మహిళలందరూ ఒకరికొకరు సహకారమందించుకుంటూ పురోగత మించాలని డాక్టర్ ఝాన్సీ పేర్కొన్నారు. రెడ్‌క్రా స్ భవనంలోని తలసేమియా డే కేర్ సెం టర్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో డాక్టర్ శ్రీధర్ సతీమణి డాక్టర్ ఝాన్సీ పాల్గొని మాట్లాడారు. విద్య అనేది ప్రతి ఒక్కరి అభివృద్ధికి ఎంతో అవసరమని ప్రతి బాలిక బాగా చదువుకొని అభివృద్ధి సాదించాలని ఆమె ఆకాంక్షించారు. రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు జెజవాడ రవికుమార్ మాట్లాడుతూ 8మందితో ప్రారంభమైన తలసేమియా సెంటర్ దిన దినాభివృద్ధి చెంది 34మందికి సేవలందిస్తూ ఉండడం చాలా సంతోషకరమన్నారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడు తూ తలసేమియా వ్యాధి లక్షణాల గురించి వి తలసేమియా డేకేర్ సెంటర్‌లో అందిస్తున్న సేవల గురించి వివరిస్తూ మహిళలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిదులుగా పాల్గొన్న డాక్టర్ పాములూరు ఝాన్సీ, వంశీ మెస్ అధినేత శిరీషారెడ్డి, రెడ్‌క్రాస్ సీనియర్ సభ్యురలు ఎం.జమున తలసేమియా డేకేర్ సెంటర్ మహిళా ఉద్యోగులు బాధిత చిన్నారుల తల్లులను సన్మానించారు. అనంతరం కేట్‌కటింగ్ చేసి తినిపించుకొన్నారు. రెడ్‌క్రాస్ బాద్యులు దాకారపు రవిప్రకాస్, భహరినారపరెడ్డి, ఇలింద్రవాణి, ఒరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, నల్లిపోగు ప్రణీత్, సోమశిల స్వర్ణలత, బోరెడ్డి రజని, రెడ్‌క్రాస్ సిబ్బంది దాతలు, వాలంటీర్లు జీవిత సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయ మండప నిర్మాణానికి భూమి పూజ

తోటపల్లి గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త మండలంలోని చింతోపు గ్రామంలోని అములూరు అమ్మ దేవాలయం వద్ద దేవాలయ మండపం నిర్మా ణానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గత ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మద్దతుగా చింతోపు గ్రామంలోని గందలపాలెం ప్రాంత ప్రజలు సహకరించిన నేపథ్యంలో వారికి ఇచ్చిన హామీ మేరకు ఈ మండప నిర్మాణ పనులు ప్రారం భించినట్లు నాయకులు తెలి పారు. తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు మాగుంట రమణారెడ్డి, ఫైనం కోటేశ్వరరావు, దేవరాల ప్రవీ ణ్ కుమార్, ఫైనం శ్రీనివాసులు, లాలం చంద్రశేఖర్ పాల్గొన్నారు. గందలపాలెం ప్రాంతానికి చెందిన గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు.

పట్టుదలే సోపానం నేటి తరానికి స్ఫూర్తిదాయకం!

కొడవలూరు, మార్చి 6 ప్రభాతవార్త: చదువు ఒక్కటే మన జీవి తాలను మార్చగల బలమైన సంకల్ప లక్ష్యం వైపు సాగించే నిరంతర శ్రమ ఉంటే విజయం తప్పక వరిస్తుందని స్ఫూర్తి నిరూపించారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన ఆమె ఎన్నో అడ్డంకులను అధిగమించి నేడు ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో ఉద్యోగం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు స్ఫూర్తి! ఆమె తీపి, చేదు చిన్న జీవిత కథ..ప్రకాశం జిల్లా హనుమంతమ్మ పాడు మండలం అక్కడఒక పల్లెటూరులో కందుల అజయ్‌కుమార్‌రెడ్డి చిన్నప్పటినుండి మంచి చదువులు చదువుతూ టీచరుగా ఉద్యోగం సాధించారు.అలాగే కలువాయి

గ్రామానికి చెందిన అరుణ కూడా మంచిచదువుతో టీచర్‌గా ఉద్యోగం సంపాదించుకున్నారు.అజయ్‌కుమార్‌రెడ్డి, అరుణకు కొన్నాళ్ల క్రితం వివాహం జరిగింది.అరుణ ఒక ఆడబిడ్డ కి జన్మనిచ్చారు. వీరిద్దరూ ఉపాధ్యాయులుగా ఉద్యోగరీతిలో బిజీ అయిపోయారు.కొంతకాలం తర్వాత తల్లిదండ్రు వారి బిడ్డ విషయంలో ఒక నిర్ణయాన్ని తీసుకున్నారు.అరుణ స్వగ్రామం కలవాయిలో కుటుంబ సభ్యుల వద్ద కుమార్తెను మూడు సంవత్సరాల వరకు ఉంచారు. బిడ్డ భవిష్యత్తు కోసం ఇద్దరూ మరో ఆలోచన తీసుకుని వారి వద్దనే పెంచుకున్నారు.ఇక ఇద్దరు నెల్లూరులోనే ఉపాధ్యాయులుగా పనిచేస్తూ వారి బిడ్డ చదువు కొరకు కొన్ని పాఠశాలలు, కాలేజీలు, కోర్స్ అకాడమీలు ఇలా ఉన్నాయి.అజయ్ కుమార్ రెడ్డి అరుణ వారి బిడ్డకు స్ఫూర్తి అనే పేరుతో నామకరణం చేసి చదువులకు పంపసాగారు.స్ఫూర్తి మొదటి తరగతి నుండి 3వ తరగతి వరకు విద్యా భారతి స్కూల్లో చదివించారు.కస్తూరి దేవి స్కూల్లో 4 నుండి 6 వరకు రత్నం దేస్ హై స్కూల్ 7 నుండి 10 తరగతి వరకు చదివి మంచి మార్కులు సాధించి.ఇంటర్ నారాయణ కళాశాలలో ఎంపీసీ బ్రాంచ్ రెండేళ్లు పూర్తి చేసి, బీటెక్ కనపర్తిపాడు ప్రియదర్శిని కళాశాలలో ఈసీఈ బ్రాంచ్ నాలుగేళ్లు పూర్తి చేసి,నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటెక్ కోర్స్ తీసుకుని వి.ఎల్.ఎస్.ఐ బ్రాంచ్‌లో చదువు కొనసాగింది.తల్లి అరుణ ప్రోత్సాహము వల్ల స్ఫూర్తి ధైర్యంగా ముందుకు సాగి ఉన్నత చదువులు చదవాలని చెన్నై శంకర్ ఐఏఎస్ అకాడమీలో సివిల్ కోర్సు కొరకు హాస్టల్లో చేర్పించడం జరిగింది.2016లో స్ఫూర్తి చెన్నైలో కోర్సు తీసుకుంటూ మొట్ట మొదటిసారి సివిల్ అటెం ఇవ్వడంతో మూడు మార్కులతో వెనుకంజ నిలిచారు.2016లో కూడా పట్టుదలతో స్ఫూర్తి మరల ప్రయత్నంచేయడం, అప్పుడే గ్రూప్ వన్ గ్రూప్ టు నోటిఫికేషన్ విడుదల చేయ డంతో, చదువు పట్ల అన్ని అనుభవ జ్ఞానోదయాన్ని దృష్టిలో పెట్టుకుని స్ఫూర్తి ఇంటి దగ్గరే ఉంటూ చదువులను సాగించింది. పట్టుదలతో స్ఫూర్తి 2017లో పరీక్షలు రాయడం, 2018లో పరీక్షా ఉత్తీర్ణత విడుదల కావడం జరిగినప్పటికీ అందులో కూడా చివరి వరకు వెళ్లడం,ఇంటర్వ్యూ లేకపోవడంతో గ్రూప్ 2లో స్ఫూర్తి నిలచి డిప్యూటీ తహశీల్దారుగా మార్చి 31న డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు తీసుకు న్నారు.స్ఫూర్తి మరలా 2019లో గ్రూప్ 1 కు గట్టిగా ప్రయత్నించడం జరిగింది. ఇక ఉద్యోగం సాధించిన స్ఫూర్తి డిప్యూటీ తహశీల్దార్ గా నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో 6 సంవత్సరాలు కొనసాగారు.చట్ట ప్రకారం డిప్యూటీ తహశీల్దార్ నుండి ఉన్నతాధికారులు 2023లో తహ శీల్దారుగా పదోన్నత కల్పించా రు.2024 ఎన్నికల సమయంలో తహశీల్దార్ స్ఫూర్తిని బాపట్ల జిల్లాకు బదిలీ చేశారు. అయితే బయటి జిల్లాకు వెళ్లిన స్ఫూర్తి విధి నిర్వహణపై కొన్ని భయాలు ఎదుర్కొన్నది. అయినా కొంత అనుభవం రావ డంతో చేయలేని ఉద్యోగాన్ని చేయగలను అనే ధైర్యం ఆమెలో కలగడంతో ఉద్యోగంపై మొగ్గు చూపింది. ఎన్నికలు ముగిసిన తర్వాత స్ఫూర్తిని బాపట్ల నుండి నెల్లూరు జిల్లా కొడవలూరు మండలానికి బదిలీ చేశారు. కందుల స్ఫూర్తి, నూక అన్వేష్ కుమార్ రెడ్డితో 2025 ఫిబ్రవరి 16న వివాహమాడింది. ఏడవతరగతి చదివేటప్పుడు మాట్లాడడం, స్పీడ్‌గా ఇంగ్లీష్ చదవ దం,యాంకరింగ్ చేయడం నేర్చుకున్న, ముఖ్యంగా స్టోరీ బుక్స్ చదవడం చాలా చాలా ఇష్టం. ఒకరోజు ఒక బుక్‌లో 300 పేజీలు చదవడం ప్రత్యేకత, దానివల్లనే ఇంగ్లీష్ మీద మంచి నాలెడ్జి పొందగలిగాను. స్ఫూర్తి ఉద్యోగం చేసే సమయంలో ఆమె వెనకాల స్నేహితులు ఎంతో సపోర్టు బలంగా ఉండేది. చదువు ఒక్కటే మన జీవితాలను మార్చగల ఆయుధం,ఆ పట్టుదలతో విద్యాబోధన క్రమశిక్షణతో అభ్యాసించి మొదటినుండి క్లాసులో ఫస్ట్‌లేక సెకం డ్‌లో నిలిచేదాన్ని ఒక స్పెషల్ అనుకోవచ్చు.చిన్నతనం నుండి చదువుపైఉన్న మక్కువతో ప్రతికూల పరిస్థి తుల్లోనూ వెనకడుగు వేయకుండా క్రమశిక్షణతో చదివి ఈస్థాయికి చేరుకున్నట్లు ఆమె అను భవాలను పంచుకున్నారు.

ఎన్‌జిజిఓస్ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా క్రీడా పోటీలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 6, ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మహిళా ఉద్యోగినుల క్రీడా సంబరాలు ఘనంగా ప్రారంభించరు. క్రీడా పోటీలు ఏపీ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఆలపాటి

విద్యాసాగర్ ప్రారంభించారు. నెల్లూరు స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వేదికగా నెల్లూరు జిల్లా మహిళా ఉద్యోగినుల కోసం ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ అధి కారుల సంఘం అసోసియేషన్, ఏపీ ఎన్జిజిఓస్ సంఘం మహిళా విభాగం నెల్లూరు జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావ రణంలో ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా వేడు కలను మార్చి 6 నుండి మార్చి 8 వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అసో సియేషన్ రాష్ట్ర/జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ విభాగాల ప్రతిని ధులు, క్రీడాకారిణులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.లాంగ్ జంప్, షార్ట్ పుట్ వంటి క్రీడలతో పాటు అథ్లెటిక్స్, వినోదాత్మక క్రీడలు నిర్వహించారు. స్టేడియం అంతా మహిళా క్రీడాకారిణుల కేరింతలతో కోలాహలంగా మారింది. ఈ క్రీడా వేడుకలను ఏపీ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. మాట్లాడుతూ మహిళా ఉద్యోగినులు కార్యాలయ పనులతో పాటు కుటుంబబాధ్యతలను నిర్వహిస్తూ ఎంతోఒత్తిడికి లోనవుతుంటారని, అటువంటి వారిలో క్రీడలు ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు.మహిళాసాధికారతకు ఇటువంటి క్రీడాపోటీలు ఎంతో దోహదపడతాయని, పోటీలు విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు.

అట్టహాసంగా జెడ్పీలో మహిళా క్రీడా పోటీలు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం క్రీడలు ఏర్పాటు
- క్రీడా పోటీలు ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 6, ప్రభాతవార్త శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణంలో జిల్లా పరిషత్ యాజమాన్యం పరిధిలో నిర్వహించిన మహిళా క్రీడా పోటీలు జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనంఅరుణమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లా డు

తూ అంతర్జాతీ య మహిళా దినోత్స వం సందర్భంగా మహిళల కోసం ఏర్పాటు చేసి నక్రీడా పోటీలను ప్రారంభించడానికి ఇక్కడ కలిసి ఉండటం చాలా ఆనందంగా ఉందని జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలలో పాల్గొంటున్నందుకు చాలా సంతోషంగా వుందని ఇలాంటి పోటీలను నిర్వహించడం వల్ల నిత్యం ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగులు పని ఒత్తిడిని తగ్గించుకునేందుకు, మానసిక ఉల్లాసం పొందుటకు ఉపయోగపడుతుందన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ముఖ్యమైన శక్తి, నేటి కాలంలో మహిళలు విద్య, విజ్ఞానం, వ్యాపారం, రాజకీయాలు మాత్రమే కాకుండా క్రీడల రంగంలో కూడా విశేష విజయాలు సాధిస్తున్నారని, ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన అనేక మహిళా క్రీడాకారులు మనకు ఆదర్శంగా నిలుస్తున్నారని అరుణమ్మ అన్నారు. ఈ క్రీడా పోటీలు మహిళలలో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మరియు జట్టు భావనను పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని గెలుపుఓటములు క్రీడలలో సహజమని, ముఖ్యమైనది పాల్గొనడం అలాగే ఈ పోటీలలో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొనాలని కోరుకుంటున్నాను అన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సిఇఓ శ్రీధర్ రెడ్డికి, డిప్యూటీ సిఇఓ మోహన్ రావుకి, నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో పాల్గొంటున్న ప్రతి మహిళా క్రీడాకారిణికి అరుణమ్మ శుభాకాంక్షలు తెలియజేసరు. జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్స న్, ఆత్మకూరు జడ్పిటిసి సభ్యులు, కోవూర్ జడ్పీటీసీ సభ్యులు, పొదలకూరు జడ్పిటిసి సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ సిఇఓ, డిప్యూటీ సిఇఓ, పిడి డ్వామా, డిఎల్‌డిఓ, ఇతర జిల్లా ప్రజా పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.